వనస్థలిపురంలో సిఐటియు జనరల్ బాడీ సమావేశం

విశ్వంభర, వనస్థలిపురం : వనస్థలిపురం రెడ్ ట్యాంక్ దగ్గర సిఐటియు ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం పోలే రమేష్,నల్ల రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లయ్య, హయత్ నగర్ సర్కిల్ కన్వీనర్ చింతపల్లి కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ వర్ధంతి సభను జయప్రదం చేద్దామని అన్నారు. తెలంగాణ రైతన్న సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపి విధానాలను తిప్పి కొడదాం పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం. సెప్టెంబర్ 10 నుండి 17 వరకు పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని అన్నారు. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగిన. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. భూసాముల దోపిడి దౌర్జన్యాలకు. నిజాం నిరంకుశత్వం. వ్యతిరేకంగా ఎర్రజెండా నాయకత్వంలో సాగిన పోరాటం. దీనితో ఏమాత్రం సంబంధం లేని ఆర్ఎస్ఎస్ బిజెపి తన రాజకీయ ప్రయోజనాల కోసం చరిత్రను వక్రీకకరిస్తూ కమ్యూనిస్టు నాయకత్వాన్ని రైతన్న త్యాగాలను పోరాటాన్ని అవమానిస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో మొగిలి అలివేలు, మన్యం రాధమ్మ, దండు అంజమ్మ, కలమ్మ, పోలి లలిత, లింగస్వామి, యాదయ్య, గౌతమి, చిర్రా లక్ష్మమ్మ, కిరణ్, రాధా,కవిత,భాగ్యమా తదితరులు పాల్గొన్నారు.

1.76 కేజీల గంజాయి పట్టివేత.. ఒకరి అరెస్ట్

విశ్వంభర, పటాన్ చెరు : అక్రమంగా గంజాయిని రవాణా చేస్తూ విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకున్న సంఘటన పటాన్ చెరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్ వివరాల ప్రకారం.. శేరిలింగంపల్లి డీపీఈఓ ఆదేశాల మేరకు, ఏఈఎస్ శేరిలింగంపల్లి పర్యవేక్షణలో, పటాన్ చెరు ఎస్.హెచ్.ఓ బృందం అమీన్ పూర్ లో దాడులు నిర్వహించగా ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 1.76 కేజీల గంజాయిని, ఒక మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. నిందితుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా కు చెందిన రాజేష్ (26) ను అరెస్టు చేసి కేసు నమోదు చేసి, న్యాయ విచారణ నిమిత్తం కోర్టు ముందు హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు షేక్ ఫయాజ్, స్వప్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్వరోప్ రాజ్

విశ్వంభర, ఎల్బీనగర్ : రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు స్వరోప్ రాజ్ , తెలంగాణ యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి సంగీ రెడ్డి తో కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ మరెన్నో విజయాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై కేసు నమోదు చేయాలి

విశ్వంభర, ఎల్బీనగర్ : కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్పై కేసు నమోదు చేయాలని చైతన్యపురి పోలీస్ స్టేషన్లో మాజీ చైర్మన్ డాక్టర్ వీరమళ్ళ రామ్ నరసింహ గౌడ్ ఫిర్యాదు చేశారు. అనుచిత,అభ్యంతరకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ మాజీ మంత్రి ,మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకులు "చైతన్యపూరి" పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అత్యంత బాధ్యతారాహిత్యంగా, రాజకీయ విలువలకు విరుద్ధంగా ఉన్నాయని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయంగా భిన్నాభిప్రాయాలు ఉండవచ్చని, అయితే ఒక మాజీ ముఖ్యమంత్రి, ప్రజలచే ఎన్నుకోబడిన నాయకుడిపై ఈ విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. కేసీఆర్ ని అభిమానించే లక్షలాది మంది తెలంగాణ ప్రజల మనోభావాలను ఎమ్మెల్యే వ్యాఖ్యలు తీవ్రంగా దెబ్బతీశాయని వారు పేర్కొన్నారు. రాజకీయ విమర్శలకు ఒక హద్దు ఉంటుందని, ఆ హద్దులను దాటి వ్యక్తిగతంగా దూషించడం, ప్రాణహాని కోరుకునే విధంగా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య సంస్కృతికి మంచిది కాదన్నారు.ఈకార్యక్రమంలో శ్రీరామకృష్ణ పురం డివిజన్ బిఆర్ఎస్ యూత్ మాజీ అధ్యక్షులు శ్యామ్ సుందర్ గుప్తా,నాయకులు కపిల్,పగడాల దీపక్, శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

విశ్వంభర, ఎల్బీనగర్ : పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలకు బదులుగా పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలనీ ఎల్బీనగర్లోని జెడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.లైఫ్ సేవర్స్ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల యాజమాన్యం సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమక్షంలో ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు. మట్టి విగ్రహం నీటిలో సులభంగా కరిగిపోతుందని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహం కరగకుండా ఉండటం వల్ల నీటి కాలుష్యం ఏర్పడుతుందని విద్యార్థులకు వివరించారు.అనంతరం లైఫ్ సేవర్స్ ఫౌండర్ శివ నేత లైఫ్ సేవర్స్ బృందం పర్యావరణ పరిరక్షణ, మట్టి వినాయక విగ్రహాల వినియోగంపై రూపొందించిన పోస్టర్లను పాఠశాల విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించి, కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇకపై పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో శంకరా చారి,శ్రీలత ,సుధీర్, వెంకటేష్ , గణేష్, రవి తేజ, హరీష్ ,అశోక్ ,స్పర్శ, సూర్య, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

విమర్శలను న్యాయవ్యవస్థ వ్యతిరేకించదు

విశ్వంభర, నేషనల్ బ్యూరో : విమర్శలను న్యాయవ్యవస్థ వ్యతిరేకించదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కానీ సమాచారం లేని వాదనలను వ్యతిరేకిస్తుందని స్పష్టం చేసింది. అయితే న్యాయవ్యవస్థపై విమర్శలను సరైన వేదిక ద్వారా నిష్పక్షపాతంగా, హేతుబద్ధమైన పద్ధతిలో వ్యక్తం చేయాలని హెచ్చరించింది. విమర్శకు, మౌనానికి మధ్య తేడా లేదని పేర్కొంది. బాధ్యతాయుతమైన చర్చకు, సమాచారం లేని వాదనకు మధ్యే తేడా ఉందని అభిప్రాయపడింది. ఎన్సీఈఆర్టీ ఎనిమిదో తరగతి పాఠ్యపుస్తకంలో 'న్యాయవ్యవస్థలోని అవినీతి' అనే అంశాన్ని ప్రవేశపెట్టడంపై సుమోటోగా స్వీకరించి కేసుపై విచారణను ముగిస్తూ సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్మాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.

'న్యాయవ్యవస్థపై నిర్మాణాత్మకమైన విమర్శలు చేయాలి'..

"న్యాయవ్యవస్థ విమర్శలను వ్యతిరేకించదు. వ్యతిరేకించజాలదు. ఒక శక్తివంతమైన రాజ్యాంగ ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థ పనితీరుపై నిష్పక్షపాతమైన, సమాచారంతో కూడిన, నిర్మాణాత్మకమైన విమర్శలు చేయాలి. ఆ విమర్శలు వ్యవస్థ జవాబుదారీతనానికి, స్వీయ సవరణకు దోహదపడతాయి. న్యాయవ్యవస్థపై విమర్శలు సరైన వేదిక ద్వారా నిష్పక్షపాతమైన, హేతుబద్ధమైన యంత్రాంగంలో వినిపించాలి. అంతేగానీ సున్నితమైన మనసుల కోసం ఉద్దేశించిన పాఠశాల పాఠ్యప్రణాళికలోకి ధ్రువీకరణ లేకుండా ప్రవేశించకూడదు" అని సుప్రీంకోర్టు పేర్కొంది.

అసలేంటి వివాదం?..

ఈ ఏడాది ఫిబ్రవరిలో విడుదలైన 8వ తరగతి సోషల్ సైన్స్ పుస్తకంలోని ఛాప్టర్ 4 అయిన 'ది రోల్ ఆఫ్ ది జ్యుడిషియరీ ఇన్ సొసైటీ (సమాజంలో న్యాయ వ్యవస్థ పాత్ర)' అధ్యాయంలో న్యాయ వ్యవస్థలో అవినీతి, కేసుల పెండింగ్, మౌలిక వసతుల కొరత, న్యాయమూర్తుల కొరత వంటి అంశాలు ఉండటంతో వివాదం మొదలైంది. ఈ అధ్యాయం న్యాయ వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉందని అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. దీనిపైనే సుప్రీం కోర్టు సుమోటాగా విచారణ చేపట్టి ఎన్సీఈఆర్టీపై మండిపడింది. అనంతరం సోషల్ సైన్స్ బుక్కు సంబంధించిన ముద్రణ పూర్తైన, అలాగే డిజిటల్ కాపీలన్నింటినీ వెంటనే ఉపసంహరించుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఇంకా ఆ పుస్తకాన్ని మళ్లీ ముద్రించడం, డిజిటల్ రూపంలో ప్రచురించడం లేదా పంపిణీ చేయడంపై పూర్తి నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్సీఆర్టీపై దేశ అత్యున్నత న్యాయస్థానంలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టుకు ఎన్సీఈఆర్టీ క్షమాపణలు చెప్పింది.

సవరించిన పాఠ్య పుస్తకం..

అనంతరం ఎన్సీఈఆర్టీ సోషల్ సైన్స్ బుక్కును సవరించింది. ఈ క్రమంలో పలు మార్పులు చేసింది. 'స్వతంత్ర న్యాయ వ్యవస్థ ఎందుకు అవసరం?' అనే ప్రారంభ ప్రశ్నను తొలగించి 'న్యాయబద్ధమైన, సామరస్యపూర్వకమైన సమాజం కోసం అసలు న్యాయం ఎందుకు అవసరం? అనే కోణంలో కొత్త అంశాన్ని చేర్చింది. ఇంకా 'న్యాయ వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు' అనే విభాగాన్ని పూర్తిగా తొలగించింది. అందులో కోర్టుల్లో న్యాయమూర్తుల కొరత, క్లిష్టమైన న్యాయ ప్రక్రియ, బలహీనమైన మౌలిక వసతులే కారణమని ఉంది. ఈ అంశాన్ని పుస్తకం నుంచి తొలగించింది. అసలు ఈ వివాదానికి కేంద్ర బిందువుగా ఉన్నటువంటి న్యాయ వ్యవస్థలో అవినీతి అనే విభాగాన్ని కూడా పూర్తిగా తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది.

ముగిసిన కేసు..

కొత్త అధ్యాయంతో కూడిన కొత్త ఎన్సీఈఆర్టీ బుక్ను విద్యార్థులకు పంపిణీ చేశారని సెప్టెంబరు 1న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టుకు తెలియజేశారు. దీంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఎన్సీఈఆర్టీ బుక్ వివాదం సివిల్ సుమోటో రిట్ పిటిషన్ను మూసివేసింది. కాగా, కేంద్రం ఏర్పాటు చేసిన నిపుణుల బృందం సూచించిన సవరణల ఆధారంగా వివాదాస్పద అధ్యాయాన్ని ఎన్సీఈఆర్టీ మార్చిందని సుప్రీంకోర్టు గమనించింది. కేంద్ర ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీకి సుప్రీంకోర్టు (రిటైర్డ్) జడ్జి జస్టిస్ ఇందు మల్హోత్రా నేతృత్వం వహించారు. ఈ కమిటీలో సీనియర్ న్యాయవాది, భారతదేశ మాజీ అటార్నీ జనరల్ కె.కె. వేణుగోపాల్, ప్రొఫెసర్ ప్రకాశ్ సింగ్ ఉన్నారు.

5 రాష్ట్రాల ఎన్నికల వేళ.. బీజేపీకి రూ.1,473 కోట్లు

విశ్వంభర, నేషనల్ బ్యూరో : ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల వేళ అత్యధిక నిధులు పొందిన పార్టీల్లో బీజేపీ అగ్రస్థానంలో నిలిచింది. ఏప్రిల్లో పశ్చిమ బెంగాల్, అస్సాం, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి శాసన సభలకు ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఆ సమయంలో భాజపాకు భారీగా నిధులు అందినట్లు ఎన్నికల సంఘానికి సమర్పించిన వ్యయ నివేదికలో వెల్లడైంది. దీని ప్రకారం.. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒక్క భాజపా కేంద్ర కార్యాలయానికి రూ.1,473 కోట్ల మేర నిధులు రాగా.. కాంగ్రెస్ పార్టీకి కేంద్ర, రాష్ట్ర విభాగాల నుంచి వచ్చిన మొత్తం రూ. 207కోట్లుగా ఉంది. అస్సాం, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి ఎన్నికలకు సంబంధించిన కాంగ్రెస్ సమగ్ర వ్యయ నివేదిక ఇదివరకే వెలువడింది. మార్చి 15నుంచి మే 6వరకు కొనసాగిన ఎన్నికల సమయంలో ఆ పార్టీ రూ. 207.17 కోట్ల ఆదాయాన్ని.. రూ.248.55 కోట్ల వ్యయాన్ని చూపించింది. దీనికి భిన్నంగా అదే సమయంలో భాజపా తన కేంద్ర కార్యాలయం నుంచే రూ. 1,472.8 కోట్లు వచ్చినట్లు నమోదు చేసింది. కేరళ, పశ్చిమ బెంగాల్ ఎన్నికలకు సంబంధించిన ఆ పార్టీ వ్యయ నివేదికలు ఇంకా బహిర్గతం కాలేదు. వాటితో కలిపితే ఆ పార్టీ మొత్తం ఆదాయం ఇంకా అధికంగానే ఉండే అవకాశముంది.

గౌరవ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ని పరుష పదజాలంతో దూషించిన సందర్భంలో జాతీయ మాలల ఐక్య వేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు క్రిష్ణ ప్రకాష్ ఆధ్వర్యం టీఆర్ఎస్ ఎంఎల్సి తాత మధు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మాల ఐక్య వేదిక నాయకులు సత్యం, కిషన్, సునీల్ బాబు, తిరుమలేష్, దినేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ పొందిన కొమ్ము శేఖర్ మాదిగ

విశ్వంభర, ఉస్మానియా యూనివర్సిటీ : సామాజిక ఉద్యమంతో పాటు ఉన్నత విద్యలోనూ రాణించిన కొమ్ము శేఖర్ మాదిగకు ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్డీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ నెల 8న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన 85వ స్నాతకోత్సవంలో యూనివర్సిటీ ఛాన్సలర్, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అధ్యక్షతన, ముఖ్య అతిథిగా భారత్ బయోటెక్ ఫౌండర్, చైర్మన్ పద్మభూషణ్ డాక్టర్ కృష్ణ ఎల్లా హాజరయ్యారు. వైస్చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం సమక్షంలో శేఖర్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ప్రొఫెసర్ వై. పార్థసారథి పర్యవేక్షణలో "కెపాసిటీ బిల్డింగ్ ఆఫ్ మునిసిపల్ కార్పొరేటర్స్ అండ్ కౌన్సిలర్స్ టువర్డ్స్ అర్బన్ గుడ్ గవర్నెన్స్; ఎ స్టడీ ఆఫ్ తెలంగాణ స్టేట్" అనే అంశంపై శేఖర్ పరిశోధన చేశారు. పట్టణ సుపరిపాలన దిశగా మున్సిపల్ కార్పొరేటర్లు, కౌన్సిలర్ల సామర్థ్య నిర్మాణంపై ఆయన చేసిన విశ్లేషణాత్మక పరిశోధనకు డాక్టరేట్ లభించింది. సూర్యాపేట జిల్లా సూర్యాపేట మండలం యర్కారం గ్రామానికి చెందిన కొమ్ము శేఖర్ మాదిగ, కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించిన కొమ్ము సరోజ-అంజయ్య దంపతుల కుమారుడు. చిన్నతనం నుంచే విద్యపై ఆసక్తి పెంచుకున్న ఆయన స్వగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి వరకు చదివారు. అనంతరం ఎల్బీనగర్లో పదో తరగతి, ఇబ్రహీంపట్నంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీలో ఇంటర్మీడియట్ విద్యను పూర్తిచేశారు. నిజాం కాలేజీలో డిగ్రీ చదువుతున్న సమయంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నాయకుడిగా చురుకైన పాత్ర పోషించారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేసి, సామాజిక న్యాయ ఉద్యమంలో కొనసాగుతూనే పీహెచ్డీ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేశారు. డాక్టరేట్ పట్టా అందుకున్న సందర్భంగా తనకు స్ఫూర్తినిచ్చిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగతో పాటు తన పరిశోధనకు మార్గనిర్దేశం చేసిన ప్రొఫెసర్ వై. పార్థసారథి, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధ్యాపకులు, సిబ్బందికి శేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా జవజ్ నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ

విశ్వంభర, హైదరాబాద్ : నాణ్యత, నూతన ఆవిష్కరణలు మరియు వినియోగదారుల విశ్వాసాన్ని లక్ష్యంగా చేసుకుని ముందుకు సాగుతున్న జవజ్ సంస్థ తన నూతన ఉత్పత్తులను ఘనంగా ఆవిష్కరించింది. హైదరాబాద్లో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో జవజ్, మ్యాక్స్వోల్ట్, టూపల్ప్ బ్రాండ్లకు సంబంధించిన నూతన ఉత్పత్తులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సంస్థ ప్రతినిధులు, వ్యాపార భాగస్వాములు, పంపిణీదారులు, డీలర్లు, రిటైలర్లు, మీడియా ప్రతినిధులు, ప్రముఖులు హాజరయ్యారు. వినియోగదారుల మారుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని అత్యుత్తమ నాణ్యతతో, ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా ఈ నూతన ఉత్పత్తులను రూపొందించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా జవజ్ సంస్థ అధినేత సాయి కిశోర్ జవ్వాజి మాట్లాడుతూ.. "ఈ రోజు మా సంస్థ ప్రయాణంలో ఎంతో ప్రత్యేకమైన రోజు. కొత్త ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకురావడం మాత్రమే కాకుండా, వినియోగదారుల నమ్మకాన్ని మరింత బలోపేతం చేయడం మా ప్రధాన లక్ష్యం. నాణ్యత, విశ్వసనీయత, వినియోగదారుల సంతృప్తికి ఎల్లప్పుడూ అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతాము." అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ తెలుగు సినీ నటుడు నిఖిల్ సిద్ధార్థ్ ప్రత్యేక అతిథిగా హాజరై, బ్రాండ్కు తన సహకారాన్ని అందించారు. ఆయన భాగస్వామ్యం కార్యక్రమానికి మరింత ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జవజ్ సంస్థ ఆధ్వర్యంలో జవజ్, మ్యాక్స్వోల్ట్, టూపల్ప్ బ్రాండ్లను మరింత విస్తృతంగా వినియోగదారులకు చేరువ చేయడంతో పాటు, నాణ్యమైన ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మీడియా ప్రతినిధులకు, వ్యాపార భాగస్వాములకు, పంపిణీదారులకు, డీలర్లకు, వినియోగదారులకు మరియు శ్రేయోభిలాషులకు జవజ్ సంస్థ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉండాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక ఉపేందర్ రెడ్డి

విశ్వంభర, సరూర్ నగర్ : విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉండి పేద ప్రజలకు సత్వర న్యాయం అందేలా చూడాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఎల్బీనగర్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన రవీందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చిలుక ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని శాంతి భద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, అందులో భాగంగానే ఇటీవల దాదాపు 8,000 పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఏసీపి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. నేరాల నియంత్రణ, మహిళా భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగస్వామి గౌడ్, అక్బర్, దుబ్బాక శేఖర్, కిరణ్, మహమ్మద్, ఎల్లన్న, నబి,సురేందర్, సుదర్శన్, షఫీ, శ్రీశైలం,పటేల్ ,రాజు, విప్లవ్, రఘునందన్, లక్ష్మణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అధికార, ప్రతిపక్షాలు సంయమనం పాటించాలి

అసెంబ్లీని రాజకీయ రణరంగం చేయొద్దు: గుజ్జ సత్యం

విశ్వంభర, హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీని రాజకీయ ఘర్షణలకు వేదికగా కాకుండా ప్రజా సమస్యల పరిష్కార వేదికగా మార్చాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, గుజ్జ సత్యం కోరారు. అధికార, ప్రతిపక్షాల మధ్య ఉద్రిక్తతలు, బీఆర్ఎస్ సభ్యుల అరెస్టులు, సస్పెన్షన్లు, స్పీకర్పై వ్యాఖ్యల వివాదం వంటి పరిణామాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు అసెంబ్లీలో రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఫీజు రీయింబర్స్మెంట్, బీసీ రిజర్వేషన్లు, సంక్షేమం, విద్య, వైద్యం వంటి సమస్యలపై చర్చించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం విమర్శలను స్వీకరించి సమాధానం చెప్పాలి.. ప్రతిపక్షం కూడా సభా నియమాలను పాటిస్తూ నిర్మాణాత్మకంగా ప్రశ్నించాలి అని సూచించారు. స్పీకర్ పదవి రాజకీయాలకు అతీతమైందని, సభ్యులందరికీ సమాన అవకాశం కల్పిస్తూ నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందన్నారు. స్పీకర్పై వ్యక్తిగత, అవమానకర వ్యాఖ్యలు సమర్థనీయం కాదని, అదే సమయంలో ప్రజాప్రతినిధులపై అరెస్టులు, సస్పెన్షన్లు రాజకీయ ప్రతీకార చర్యలుగా కనిపించకుండా ప్రభుత్వం జాగ్రత్త వహించాలని కోరారు. ప్రజల పన్నులతో నడిచే అసెంబ్లీ సమయాన్ని రాజకీయ ఆధిపత్య పోరాటాలకు వృథా చేయకూడదని గుజ్జ సత్యం అన్నారు. అధికార పక్షం ప్రతిపక్షాన్ని అణచివేయడం, ప్రతిపక్షం సభను స్తంభింపజేయడం రెండూ ప్రజాస్వామ్యానికి నష్టం చేస్తాయని పేర్కొన్నారు.సభలో గెలవాల్సింది పార్టీ కాదు.. ప్రజాస్వామ్యం. ప్రజల సమస్యలు పరిష్కారమైనప్పుడే అసెంబ్లీ సమావేశాలకు అసలైన సార్థకత" అని గుజ్జ సత్యం స్పష్టం చేశారు.

రిపోర్టర్లు కావలెను
V3 NEWS
ప్రజా విశ్వంభర
తెలుగు దిన పత్రిక
ప్రముఖ టీవీ ఛానల్, తెలుగు దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాలు, మండలాల వారిగా రిపోర్టర్లు, కెమెరామెన్స్, వీడియో ఎడిటర్స్, న్యూస్ పేపర్ డిజైనర్స్, గ్రాఫిక్ డిజైనర్, సబ్-ఎడిటర్లు, యాంకర్స్, PCR ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పని చేయుటకు అనుభవం, ఆసక్తి గలవారు కావలెను.
సంప్రదించవలసిన చిరునామా
ఫ్లాట్ నెం. 204, 2వ అంతస్తు, బాదం కాంప్లెక్స్, మెట్రో పిల్లర్ నెం. 1560 ఎదురుగా, చైతన్యపురి × రోడ్స్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060. తెలంగాణ.
సెల్: 9441222429, 8885402108